క్లుప్తంగా

భువనేశ్వరినగర్‌లో చోరీ

–రూ.6 లక్షల విలువైన నగల అపహరణ

మదనపల్లె : మదనపల్లె మండలం పొన్నేటిపాళ్యం పంచాయతీ భువనేశ్వరినగర్‌లో భారీ చోరీ జరిగినట్లు సీఐ కళావెంకటరమణ తెలిపారు. స్థానికంగా నివాసం ఉంటున్న లక్ష్మీదేవి, భర్త రామచంద్రలు కుమార్తెతో కలిసి ఆగస్టు 31న తిరుపతిలోని బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి 1వతేదీ ఆదివారం రాత్రి ఇంటికి వచ్చారు. ఇంటి తలుపులు గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టి, ఇంట్లోని వస్తువులు చిందరవందర చేసి బీరువా తలుపులు తెరచి ఉండటంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. చోరీ ఘటనపై తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. సీఐ కళావెంకటరమణ సంఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులు రూ.5లక్షల విలువైన బంగారు ఆభరణాలు, లక్ష విలువైన అరకిలో వెండి ఆభరణాలను అపహరించుకుని వెళ్లినట్లు బాధితురాలు లక్ష్మీదేవి తాలూకా పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ప్రభుత్వ భూమిలో చెట్లు నరికివేత

కలికిరి: మండలంలోని పల్లవోలు గ్రామం గడి సమీపంలో ప్రభుత్వ చెరువులో చెట్లను నరికివేసిన ఘటన సోమవారం మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు.. పల్లవోలు గ్రామం గడికి చెందిన మహబూబ్ బాషా గ్రామ సమీపంలోని బొంతలవానిచెరువు స్థలంలో సుమారు 20 సంవత్సరాలు పైబడిన చెట్లను నరికి తన సొంత ఇటుకల బట్టీకి తరలించాడు. గమనించిన స్థానికులు తహసీల్దారు మహేశ్వరి బాయికి సమాచారం ఇవ్వడంతో ఆమె ఆదేశాల మేరకు వీఆర్ఓ సుల్తాన్ బాషా, సచివాలయ సర్వేయరు నాగార్జున సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సుమారు 10 చెట్లు నరికి కొయ్యలను తరలించిట్లు నిర్ధారించారు.

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

రామసముద్రం: అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. రామసముద్రంలోని గాజులనగర్‌కు చెందిన శంకర్‌రెడ్డి (34) గత నెల 20న అప్పుల బాధ భరించలేక ఇంటిలో కలుపుమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం పుంగనూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

పెద్దతిప్పసముద్రం: మండలంలోని కందుకూరు సమీపంలో సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు.

జూదరుల అరెస్టు

కలికిరి: పేకాట ఆడుతున్న పది మంది జూదరులను అరెస్టు చేసినట్లు సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి తెలిపారు. వివరాలు.. కలికిరి సమీపం ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని చెట్టుకింద జూదం ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు సోమవారం సాయంత్రం సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా పది మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.8250 నగదు స్వాధీనపరచుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

బీజేపీతో భారత్ ఎంతో అభివృద్ధి

రామసముద్రం: బీజేపీ, మోదీ ప్రభుత్వం అవలంభించిన విధానాలు, పద్ధతులు , సంస్కరణల వల్ల దేశం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం రామసముద్రం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి బీజేపీ సభ్యత నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు. మండల కమిటీ బూత్‌కు సుమారు 200 సభ్యత్వాలు చేయాలన్నారు. సభ్యత్వం కోసం 8800002024 కు మిస్డ్‌కాల్ ఇచ్చి సభ్యత్వం పొందవచ్చును.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

మదనపల్లె : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడి స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మండలంలోని పొన్నేటిపాళ్యంకు చెందిన రమణారెడ్డి(50), బాలకృష్ణ(49) ద్విచక్రవాహనంలో వ్యక్తిగత పనులపై వేంపల్లెకు వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా, మార్గమధ్యంలోని చిప్పిలి వద్ద నిలిచి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్నారు. ప్రమాదంలో రమణారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన కిరణ్(23) బ్యాండ్‌పార్టీలో సభ్యుడిగా పనిచేస్తున్నాడు. అందులో భాగంగా ముదివేడుకు వెళ్లి ద్విచక్రవాహనంలో ఇంటికి తిరిగి వస్తుండగా, మార్గమధ్యంలోని ముదివేడు క్రాస్ వద్ద ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొంది. ప్రమాదంలో కిరణ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆయా ఘటనల్లో గమనించిన స్థానికులు బాధితులను 108 అంబులెన్స్‌లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పేదల గుండెచప్పుడు వైఎస్సార్

- ఊరూరా మహానేత వర్ధంతి
- విస్తృతంగా సేవా కార్యక్రమాలు



మదనపల్లె: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి తదితరులు



గుర్రంకొండ: తరిగొండలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: పేద ప్రజల గుండె చప్పుడు దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ 104, 108 వాహనాలను ఏర్పాటు చసి ఎందరో పేదల ఆరోగ్యాన్ని కాపాడిన జననేత వైఎస్సార్ అన్నారు. ఉచిత విద్యుత్, ఇళ్లు, స్థలాలు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ, ఇలా అన్ని విధాలుగా ప్రజలకు మేలు చేశారని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలోని చింతపర్తి, గండబోయనపల్లిలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, నాయకులు చింతల శివానంద రెడ్డి, బిడ్డల కేశవ రెడ్డి, నీళ్లభాస్కర్, శ్రీధర్‌రాయల్, మహబూబ్‌బాషా, లక్ష్మీనారాయణ రెడ్డి, నల్లంకి నరసింహులు, శ్రీనాథ రెడ్డి, మోహన్ రెడ్డి, చెంగల్ రెడ్డి, సుధాకర్, చికెన్‌మస్తాన్, సైపుల్లా, శివారెడ్డి, రవీంద్రరెడ్డి, విశ్వనాథ్, శ్రీనివాసులు శెట్టి, రాజాబాబు, శ్రీరాములు, రెడ్డెప్ప, శీన, రాజన్న, ప్రసాద్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

గుర్రంకొండ: చరిత్రలో రైతు జనబాంధవుడిగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నిలిచిపోయారని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తరిగొండలో వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు, పంపిణీ చేశారు కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీలు కరుణాకర్, సరస్వతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఎల్వి రమణ, చంద్రశేఖర్, తరిగొండ ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌లు ఎల్లారెడ్డి, నాగేంద్ర, మస్తాన్‌రెడ్డి, నాయకులు జయచంద్రారెడ్డి, నీళ్ళశ్రీనివాసులు, ఆకులరెడ్డెప్ప,శ్రీనివాసులురెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, సూరి, దేవరాజు, అమరనాథరెడ్డి, సురేష్,నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

ప్రజా సేవలో సాటిలేని మనిషి

కలికిరి: ప్రజాసేవలో సాటిలేని మనిషి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం కలికిరి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్‌త నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, గంగయ్య, మండల కో–ఆప్షన్ సభ్యుడు రిజ్వానుల్లా, నాయకులు ఎస్టీడి హరి, భాస్కర్‌రెడ్డి, రెడ్డెప్ప, ఖాదర్‌బాషా, మహేంద్రరెడ్డి, మల్లికార్జున, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రూప శిల్పి

కేవీపల్లె : సంక్షేమ పథకాల రూప శిల్పి దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని గర్నిమిట్టలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో నల్లారి తిమ్మారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ఈశ్వరమ్మ, పార్టీ నాయకులు సి.కె.యర్రమరెడ్డి, వెంకటసిద్దులు, రామకొండారెడ్డి, యర్రమరెడ్డి, రాంప్రసాద్‌నాయుడు, రత్నాకర్‌రెడ్డి, రెడ్డెప్ప, సూర్యనారాయణరెడ్డి, రాజన్న, డాబా బాబు, మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సైపుల్లాఖాన్, యల్లయ్య, నాగ, వేణుగోపాల్, విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి కోసం సంక్షేమ పథకాలు

పీలేరు : పేద ప్రజల అభ్యున్నతికి కోసం సంక్షేమ పథకాలను దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అమలు చేశారని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పీఎల్ఆర్ అపార్ట్‌మెంట్ ఆవరణలో వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, జి.వి. రాకేష్‌రెడ్డి, సర్పంచ్‌లు డాక్టర్ హబీబ్‌బాషా, దండు జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, రాజేష్, చిన్నకొండయ్య, చెంగలరాయులు, నాయకులు నారే వెంకటరమణారెడ్డి, ఎన్.వి. చలపతి, ఆనంద్, మహిత, నాగరాజమ్మ, సపూరా, రాజేశ్వరి, రాజ్యలక్ష్మీ, కాలనీ చిన్న, రమేష్‌రెడ్డి, మసూద్, మల్లికార్జునరెడ్డి, తిమ్మయ్య, చక్రపాణిరెడ్డి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

కలకడలో..

కలకడ : అభివృద్ధి ప్రదాత, పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత వైఎస్సార్ అని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం కలకడ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అరించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో నల్లారి తిమ్మారెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్‌నాయుడు, సర్పంచ్‌లు జల్లా రాజగోపాల్ రెడ్డి, రామచంద్ర, ప్యారీజాన్, ఎంపీటీసీ సభ్యులు క్రిష్టారెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, నాయకులు కరీముల్లా, జిలానీ, కెఎస్‌మస్తాన్, మధుసూదన్‌రెడ్డి, సింగల్‌విండో మాజీ అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె: మహానేత వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక బస్టాండులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, సర్పంచులు ఉషారాణి ,చెంద్రాయుడు, రిటైర్డు హెచ్ఎం నాగప్ప, నాయకులు క్రిష్టారెడ్డి, గడ్డం నరసింహారెడ్డి, ఎర్రయ్య, రామారావు, ఖాసిం , బొట్టు రమణ, రమణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రంలో..

రామసముద్రం: మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటు నినాదాలు చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. చెంబకూరులో అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌గౌడు, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, కృష్టారెడ్డి, సుబ్బారెడ్డి, రెడ్డెప్పనాయుడు, గెవన్న, తిప్పరాజు, ఉదయ్‌శంకర్‌రెడ్డి, సిహెచ్ ప్రకాష్, సర్దార్‌బాషా, రెడ్డివీరేగౌడ్, రమణ, సుభాష్, కృష్ణప్ప, శివ, సుబ్రమణ్యం, కత్తివాలెప్ప పాల్గొన్నారు.

ములకలచెరువులో..

ములకలచెరువు: మండల కేంద్రంతో పాటు బురకాలయలకోటలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. నాయకులు రవీంద్రారెడ్డి, రవిశేఖర్‌డ్డి, చాంద్‌బాషా,ఫక్రుద్దీన్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆశయాలు అందరికి ఆదర్శమని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం మండల కన్వీనర్ చౌడేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జమాల్‌బాషా, కె.ఆర్.మల్లిరెడ్డి, శివారెడ్డి, రాజారెడ్డి, పద్మనాభరెడ్డి, తాళ్ల చంద్రశేఖర్, కరీమ్, రామమూర్తి, రమణారెడ్డి, పూజారి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రారాజు వైఎస్సార్

కురబలకోట: వైఎస్సార్ లేని లోటును ఎవ్వరూ తీర్చలేరని, ఆయన సంక్షేమ రారాజని మండల వైఎస్సార్ సీపీ నాయకులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, పోరెడ్డి విశ్వారెడ్డి, డీఆర్. ఉమాపతిరెడ్డి, ఆర్కే కృష్టారెడ్డి, మండల కన్వీనర్ కోళ్ల వాసుదేవరెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి వేడుకలు అంగళ్లు చిన్నతట్టివారిపల్లె, కురబలకోట, దాదంవారపల్లె తదితర గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో ఫజరుల్లా, ముత్ర దామోదర్ రెడ్డి, కులదీప్‌రెడ్డి, యాసానుల్లా, రాజశేఖర్‌రెడ్డి, ముస్తక్,శీనా,చంద్ర, నాగేశ్వర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మోహన్, సుబ్బారెడ్డి, అశోక్, కోటిరెడ్డి, వెంకటనరసు, చెన్నకేశవ నాయుడు పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో..

పెద్దమండ్యం: మండలంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక బస్టాండు కూడలి వద్ద దివంగతనేత వైఎస్సార్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుర్రం రమేష్, సర్పంచ్‌లు జింకా విశ్వనాథ, సోదనపల్లె బాషా, కంటి విశ్వనాథరెడ్డి, పీరాన్‌బి, కె విజయ కుమారి, ఎన్ గంగులమ్మ, ఎంపీటీసీలు మంచూరి జయరాం, బోడిమాని గీత, నాయకులు కన్నపు రెడ్డెప్పరెడ్డి, సగినాల కేశవ, కోసూరి రామక్రిష్ణ పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట: మహానేతవ వైఎస్.రాజశేఖర్‌తోనే తంబళ్లపల్లె అభివృద్ధికి పునాది పడిందని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాగొండ ఖలీల్ అన్నారు. సోమవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మండలంలోని శంకరాపురంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూజలు చేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వైస్‌ఎంపీపీ ఖాదర్‌వలీ, సర్పంచులు గిరిజ రఘునాథరెడ్డి, జయరామిరెడ్డి, రుక్మిణి, మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ రెడ్డెమ్మ, రెడ్డిహారీ, శివారెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, డి. బయ్యారెడ్డి, శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యులు నాసిర్ పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన మహానేత

మదనపల్లె : రాష్ట్ర ప్రజలందరి ఆత్మీయుడు, ఆరాధ్యుడు, మహానేత వైఎస్సార్ మననుంచి దూరమై 15 ఏళ్లు పూర్తయినా నేటికీ ఆయన మిగిల్చిన జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో చెరిగిపోలేదని నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. మహానేత వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలంలోని తట్టివారిపల్లెలో మాజీ సీఎం డాక్టర్.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ తట్టిశ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, గుండ్లూరురఫీ, మునిశేఖర్, పోతబోలునాగరాజ, మహేష్, సిద్ధలవిశ్వనాథ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, శ్రీకాంత్‌రెడ్డి, పోతబోలునాగరాజ, కౌన్సిలర్లు వైఎస్సార్ సీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కేవీపల్లె: గర్నిమిట్టలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అంగళ్లు గ్రామం చిన్నతట్టివారిపల్లె వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళి











రామసముద్రం: చెంబకూరులో అన్నదానం, కలకడ: అన్నదానం చేస్తున్న చింతల రామచంద్రారెడ్డి, కలికిరిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు, బి.కొత్తకోట: శంకరాపురంలో..., పెద్దమండ్యం: వైఎస్సార్ విగ్రహానికి నివాళి

వరద బాధితులకు మందులు వితరణ

మదనపల్లె సిటీ: విజయవాడ వరద బాధితుల సహాయార్థం మదనపల్లె మెడికల్ రిటైల్స్, హోల్‌సేల్స్ షాపుల యజమానులు మందులు వితరణ చేశారు. సోమవారం డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కేశవరెడ్డి సూచనల మేరకు అన్ని షాపుల యజమానులు కలిసి మందులు సేకరించారు. మందులను అట్టపెట్టెలలో ప్యాక్ చేసి విజయవాడలకు పంపారు. వరదబాధితులకు అందరూ అండగా నిలవాలని డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కోరారు. తమ వంతు సహాయం సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీమాంధ్ర రాష్ట్ర డ్రగ్స్ డీలర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సత్యప్రసాద్, శ్రీధర్, అంజద్, సునిల్,మురళి, బాలాజీ,భద్ర తదితరులు పాల్గొన్నారు.



వరద బాధితులకు డ్రగ్స్ పంపుతున్న మెడికల్ షాప్ రిటైల్స్,హోల్‌సేల్స్ షాపుల యజమానులు

చెరువు స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడండి

– సబ్ కలెక్టర్‌కు బసినికొండ ప్రజల వినతి

మదనపల్లె : బసినికొండ రెవెన్యూ గ్రామంలోని స్వామిచెరువులో సప్లై చానల్‌ను పూడ్చివేసి, ట్రెంచ్‌ను ధ్వంసం చేసి, చెరువు హద్దులు చెరిపేసి ఆక్రమిస్తున్నారు.. వెంటనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. సోమవారం సబ్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లోని 11 మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. మదనపల్లె మండలం బసినికొండ రెవెన్యూ గ్రామం సర్వేనెంబర్.451కు దక్షిణంవైపున స్వామిచెరువుకు నీరుపోయేందుకు 20 లింకుల వెడల్పుతో సప్లై చానల్‌తో పాటుగా బసినికొండ, వెంకప్పకోట గ్రామ సరిహద్దురాళ్లు ఉన్నాయన్నారు. వీటిని స్థానికంగా నివాసం ఉంటున్న పెరవలి శేఖర్‌బాబు పూడ్చివేసి, ట్రెంచ్‌ను ధ్వంసం చేయడమే కాకుండా చెరువు స్థలాన్ని ఆక్రమిస్తున్నాడన్నారు. చెరువు దురాక్రమణకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలి

– ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె : ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పారిశుధ్యం,నీటిసరఫరా, ప్రజాసమస్యలపై నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నియోజకవర్గవ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తాగునీటి సమస్యపై ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, నీటిసరఫరా మెరుగుపరిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, ఎంపీడీఓ భానుప్రసాద్, తహసీల్దార్ ఖాజాబీ, సీడీపీఓ సుజాత తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్స్ కాలనీ పరిధి మార్చొద్దని ధర్నా

బి.కొత్తకోట: స్థానిక ఆదర్శ విద్యాలయం సమీపంలోని పెయింటర్స్ కాలనీని నగర పంచాయతీ పరిధిలోనే కొనసాగించాలని కోరుతూ సోమవారం పెయింటర్లు, సీపీఐ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సర్వే నంబర్ 58లో పేదలైన పెయింటర్లకు ఇంటిస్థలాలను కేటాయించగా ఈ భూమి బీరంగి పంచాయతీ పరిధిలోకి వస్తుంది. దీనితో ఇప్పటిదాక మౌలిక సౌకర్యాలు కల్పించిన నగర పంచాయతీ అధికారులు ఇది బీరంగి పంచాయతీకి చెందినది కావడంతో పాలనాపరమైన వ్యవహారాలు పంచాయతీయే చూసుకుంటుందని నిర్ణయించారు. దీన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు తహసీల్దార్ శ్రీధర్‌రావు, కమిషనర్ పీఆర్.మనోహర్‌లకు వినతిపత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో మనోహర్‌రెడ్డి, బషీర్‌ఖాన్, రఘునాథ్, జవహర్ బాబు, అష్రఫ్‌అల్లీ, వెంకటరెడ్డి, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

మసీదు భూములకు పాసుబుక్కులు ఇవ్వాలని వినతి

కురబలకోట: కురబలకోటలోని నయా జామియా మసీదుకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసు బుక్కులు మంజూరు చేయాలని కోరుతూ ఆమసీదు కమిటీ సభ్యులు సోమవారం స్థానిక తహసీల్దారు తపస్వినికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నెంబరు 1734–1లో 6 ఎకరాల 66.5 సెంట్లు, 1750–2 సర్వే నెంబరులో ఒక ఎకరం భూమి మసీదు పేరిట ఉందన్నారు. ఇందుకు సంబంధించి పక్కా దస్తావేజులు, రికార్డులు కూడా ఉన్నాయన్నారు. గతంలో ఇతరుల వద్ద కొనుగోలు చేసిన ఈ భూమి ఇప్పటికీ మసీదు స్వాధీన అనుభవంలో ఉందన్నారు. ఈ భూమిపై ఎలాంటి ఆక్షేపణలు, అభ్యంతరాలు కూడా లేవన్నారు. నయా మసీదు పేరిట పట్టాదారు పాసుబుక్కులు మంజూరు చేయాలని కోరారు.

భవిష్యత్తును శాసిస్తున్న టెక్నాలజీ

–జపాన్ ప్రొఫెసర్ ఉదయ్ కిరణ్ రాగ్గే

కురబలకోట: వర్తమాన పరిస్థితులతో పాటు రేపటి భవిష్యత్తును శాసించే దిశగా టెక్నాలజీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని జపాన్‌లోని ఐజు యూనివర్సిటీ అసోషియేట్ ప్రొఫెసర్ ఉదయ్‌కిరణ్ రాగ్గే అన్నారు. సోమవారం అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో న్యూ టెక్నాలజీస్‌పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. టెక్నాలజీలో వస్తున్న విప్లవాత్మక మార్పులతో సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అన్ని రంగాల్లో దూసుకుపోతూ సంచలనాన్ని సృష్టిస్తోందన్నారు. మెషిన్ లర్నింగ్, డేటా మైనింగ్, డేటా స్ట్రక్చర్స్,ప్యాటర్న్ మైనింగ్ వంటి రంగాల్లో ఇంటెన్సివ్, హ్యాండ్ ఆన్ ట్రైనింగ్ అవసరమన్నారు. విద్యార్థులు కార్పోరేట్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించాలంటే నూతన స్కిల్స్, టెక్నాలజీస్‌పై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

మహా శివుడికి అన్నాభిషేకం

వాల్మీకిపురం: వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథంలో వెలసిన శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయస్వామి సమూహ దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా జగన్మాత గోముఖ దేవి సమేత శ్రీ హరిహర బ్రహ్మ లింగోద్భవ మహాశివ దేవునికి సప్త ధాతు, క్షీర, ఏక వార మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి జలాభిషేకం, పాలాభిషేకం, పసుపు, కుంకుమ, చందనం, విభూది అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మంత్రోచ్చారణల నడుమ మహా శివునికి అన్నాభిషేకం నిర్వహించారు. సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు రక్షణ కల్పించాలని ధర్నా

మదనపల్లె సిటీ: గుండ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో బాలికల బాత్‌రూంలో హిడెన్ కెమెరాలు ఏర్పాటు చేసినవారిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ గర్ల్స్ కో కన్వీనర్ గంగారాణి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థినులకు రక్షణ కల్పించాలని ధర్నా నిర్వహించారు. రోజు రోజుకు అమ్మాయిలకు రక్షణ కరవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలన్నారు. విద్యార్థినులకు న్యాయం చేయాలని తెలిపారు. మదనపల్లె పరిసర ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్, మత్తుపానీయాలకు యువత, విద్యార్థులు అలవాటు పడి రోజు రోజుకి అల్లరి ఎక్కువై పోతున్నట్లు ఆరోపించారు. కాలేజీలు, పాఠశాలల వద్ద అల్లరి మూకలు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్, నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేసు, కమలాకర్, శ్రీనాథ్, భానుప్రసాద్, సుఫియా తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు

మున్సిపల్ పార్క్‌కు వైఎస్సార్ పేరు తొలగింపు

మదనపల్లె : మహానేత వైఎస్సార్ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభిమానించే వ్యక్తి. రాష్ట్రంలో నేడు అమలవుతున్న సంక్షేమ పథకాలు ఆయన ప్రవేశపెట్టిన తర్వాతే అనుసరిస్తున్నవే. సంక్షేమ పథకాలతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకులు వైఎస్సార్. ఆయన జ్ఞాపకాలు అందరి మనస్సులో పదిలంగా ఉండేలా పట్టణంలో మున్సిపల్ నిధులతో ఆధునికీకరించిన సొసైటీ కాలనీ పార్కుకు డాక్టర్ వైఎస్సార్ సొసైటీ కాలనీ మున్సిపల్ పార్క్‌గా నామకరణం చేసి డిసెంబర్ 15, 2023న అప్పటి ఎమ్మెల్యే నవాజ్‌బాషా చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అప్పటి నుంచి వైఎస్సార్ పార్క్‌గా స్థానికులు పిలుస్తున్నారు. అయితే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికంగా ఉన్న టీడీపీ నాయకులు కొందరు జూన్ 5న వైఎస్సార్ నేమ్‌బోర్డును ధ్వంసం చేసి నీచ బుద్ధిని ప్రదర్శించుకున్నారు. దీనిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వైఎస్సార్ పేరును తిరిగి ఏర్పాటు చేయాల్సిందిగా పలుమార్లు మున్సిపల్ అధికారులకు వినతిచేశారు. అయితే రాజకీయకారణాలతో అధికారులు ఏర్పాటుచేయడంలో నిర్లక్ష్యం కనపరిచారు. సరిగ్గా సోమవారం డాక్టర్.వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా, కొందరు టీడీపీ నాయకులు పార్కుకు తమ పార్టీ నాయకుల పేర్లు పెడితే ప్రజల్లో పలుచన అవుతామని భావించి, ఉద్దేశపూర్వకంగా శ్రీ స్వామి వివేకానంద నేమ్ బోర్డును ఏర్పాటు చేశారు.



సొసైటీ కాలనీ పార్కుకు వైఎస్సార్ పేరు తొలగించి స్వామి వివేకానంద బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

పీలేరు రూరల్ : వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని పీలేరు అర్బన్ ఇన్‌చార్జి సీఐ కె. రెడ్డిశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో పీలేరు ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వినాయక ఉత్సవాలు సమూహికంగా జరుపుకోవడం పీలేరులో ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇంత పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమంలో అందరూ సమయపాలన పాటించాలన్నారు. ఉత్సవాలను ఉత్సవాలుగా జరుపుకోవాలని, అతిక్రమించి వచ్చే పోయేవారిపై రంగులు చల్లడం, కోడిగుడ్లు, టమాటాలు వేయడం లాంటివి చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ బాలకృష్ణ, ఈవో గురుమోహన్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవికుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు కె. భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీధర్, షఫీ, మోహన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, రాజ, రమణ, సుబ్రమణ్యం, కృపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి